విద్యుత్ సరఫరాకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

రాజేంద్రనగర్: మంగళవారం సాయంత్రం కురిసిన గాలివానకు విద్యుత్ సరఫరాలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించామని రాజేంద్రనగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎల్.గోపయ్య తెలిపారు. కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాజేంద్రనగర్, కందుకూర్, షాద్‌నగర్ డివిజన్ పరిధిలో గాలివానకు వివిధ ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు పడిపోవడం, విద్యుత్ వైర్లలో స్పార్క్ రావడంతో అక్కడక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో వర్షంలో సైతం తమ సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లి మరమ్మతులు చేపట్టారని పేర్కొన్నారు. రాత్రి 8 గంటల వరకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.


రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతి

నాంపల్లి: నాలుగేళ్లుగా మూతపడిన రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎట్టకేలకు తెరుచుకుంది. అభివృద్ధి పనుల పేరుతో కరోనా సమయానికంటే ముందు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మూతపడింది. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి రెడ్‌హిల్స్, పబ్లిక్ గార్డెన్స్, గన్‌ఫౌండ్రీ, నాంపల్లి ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు అనుసంధానంగా రాకపోకలు సాగించేందుకు అనువుగా నిర్మించారు. అయితే నాలా మరమ్మతులు, ఫుట్‌పాత్ నిర్మాణాల కారణంగా కొన్నేళ్లుగా బ్రిడ్జి మీద రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఈ పనులు పూర్తి కావడంతో రాకపోకలను తిరిగి పునరుద్ధరించారు. ప్రస్తుతం రెడ్‌హిల్స్ డివిజన్ ప్రాంతానికి చెందిన ప్రజలు అధికంగా వినియోగించుకుంటున్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి చేస్తాం

చార్మినార్: తమ పార్టీని గెలిపిస్తే.. కుల, మతాలకతీతంగా అభివృద్ధి చేస్తామని ఏఐఎంఐఎం ఇంక్విలాబ్ పార్టీ అధికార ప్రతినిధి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి మహ్మద్ అబ్దుల్ కవి అబ్బాసీ అన్నారు. మంగళవారం పాతబస్తీ శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు.

ఉన్నత చదువులకు ఊతం ‘నిథమ్’



పర్యాటక, ఆతిథ్యరంగాల్లో దేశంలోనే ప్రత్యేక స్థానం • కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉపాధి కల్పనకు పెద్దపీట


హాస్పిటాలిటీ భవనం

రాయదుర్గం: జాతీయ స్థాయిలో పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉన్నత చదువులు, శిక్షణలు, స్వల్పకాలిక, రెగ్యులర్ కోర్సులకు గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) పేరు గాంచింది. జాతీయ, అంతర్జాతీయంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పర్యాటక, అతిథ్య రంగాల్లో అనేక కోర్సులు నిర్వహిస్తోంది. ఉన్నత విద్యలో రెగ్యులర్ కోర్సులు, స్వల్పకాలిక కోర్సులు, పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. చదువుకున్న, శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి కల్పిస్తూ.. 100 శాతం ఉపాధి కల్పించే జాతీయస్థాయి సంస్థగా రూపొందింది ‘నిథమ్’. ప్రస్తుతం ఆరంభమైన ప్రవేశాల ప్రక్రియ జూన్ వరకు కోర్సులలో చేరడానికి అవకాశం ఉంటుంది.

దేశంలో తొలిసారిగా పర్యాటక, ఉన్నత విద్యాసంస్థ ఏర్పాటు..

- భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పర్యాటక, ఆతిథ్య రంగాల్లో ఉన్నత విద్య, శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తలపెట్టారు.
- దీనిలో భాగంగా 2004లో అక్టోబర్ 18న ఈ ‘నిథమ్’ను ఏర్పాటు చేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ చేతుల మీదుగా ఈ సంస్థను ప్రారంభించారు.
- గత 20 ఏళ్లుగా 30 ఎకరాల విశాల స్థలంలో ఈ ‘నిథమ్’ గచ్చిబౌలిలోని టెలికామ్‌నగర్‌లో కొనసాగుతోంది.
- ఈ విద్య, శిక్షణా సంస్థలో అత్యుత్తమ బోధనాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పరిశోధనాత్మక కేంద్రం, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతి గృహాలు, ఔట్‌డోర్, ఇండోర్ క్రీడా సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్, ప్రత్యేక పరిపాలనా భవనం, ఆతిథ్య భవనం ఏర్పాటు చేశారు.

చెరువు, రాతి, మట్టితో కూడిన గుట్టను కాపాడుతూ..

- నిథమ్ ప్రాంగణంలో దశాబ్దాల చరిత్ర కలిగిన రామమ్మకుంట చెరువును ఇప్పటికీ మూడున్నర ఎకరాల స్థలంలో కొనసాగిస్తూ.. వస్తున్నారు. దీన్ని గత రెండేళ్ల క్రితం పూడికతీసి, మరో అర ఎకరం విస్తరించేలా కూడా చేశారు.


ఓనమ్ వేడుకల్లో విద్యార్థులు (ఫైల్)

- ఆధునిక తరహాలో చుట్టూరా సౌకర్యాలు కలిగించి భవిష్యత్తులో బోటింగ్ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.
- రెండుచోట్ల ఫౌంటేన్లను కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. రాతి, మట్టితో కూడిన గుట్టను కూడా కాపాడుతూ.. దీన్ని శిల్పాల పార్కుగా రూపొందించి, దాని ముందే ఆంపీథియేటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. దీనికితోడు రెస్టారెంట్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.
- అనంతరం సొంత నిధులతో క్రికెట్ పిచ్‌ను తయారు చేసి ఆడుకోవడానికి అవకాశం కల్పించారు.
- అత్యాధునిక సౌకర్యాలతో కూడిన తరగతి గదులు, ఆధునిక తరహాలో లైబ్రరీ సౌకర్యం, పూర్తిస్థాయి వసతులతో కూడిన హాస్టల్ సౌకర్యం కల్పించారు.
- భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడుగుంతలు, చెరువు పరిధి విస్తరణ చేయడం, లోతు పెంచడం వంటి చర్యలతోపాటు గ్రీనరీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో రూపురేఖలే మారిపోయాయి. పండ్లు, పూలు, ఇతర గ్రీనరీని పెంచే చెట్లను పెంచుతూ.. ఆకర్షణీయంగా క్యాంపస్‌ను తీర్చిదిద్దారు.

నిథమ్‌లో అందించే కోర్సులివే..

పర్యాటక ఆతిథ్య రంగాల్లో రెగ్యులర్ కోర్సులను నిర్వహిస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఆలిండియా ఎంట్రెన్స్ టెస్ట్ మ్యాట్, ఐసెట్, ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారు. అర్హతలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిథమ్ అధికార యంత్రాంగం కోరుతోంది.

1. కోర్సు ఎంబీఏ టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ–రెండేళ్ళ కాలపరిమితి– గ్రాడ్యుయేషన్‌లో 50 శాతం మార్కులు ఉండాలి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 45 శాతంతో ఉత్తీర్ణులు కావాలి– క్యాట్/ మ్యాట్/ఏటీఎంఏ/ఐసెట్‌లో అర్హత సాధించాలి. గ్రూప్ డిస్కషన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు.
2. బీబీఏ– టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ నాలుగేళ్ల కాలపరిమితి– ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులుండాలి, ఎస్సీ,ఎస్టీలకు 45 శాతం ఉండాలి, యూజీఏటీ/జేఈఈ–ఎన్‌సీహెచ్‌ఎంసీటీ/ ఏటీఎంఏ– యూజీ/ఎంసెట్/టూరిజమ్ అండ్ హాస్పిటాలిటీ ఈక్వలెంట్ లేదా ఏడబ్ల్యూటీ టెస్ట్ నిథమ్ నిర్వహించిన దానిలో అర్హత ఉండాలి. ఆ తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలో పాల్గొనాలి.
3. బీఎస్సీ–హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్–మూడేళ్ల కాలపరిమితి– ఇంటర్మీడియట్‌లో పాసై ఉండాలి, ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. జేఈఈ–ఎన్‌సీహెచ్‌ఎంసీటీ అర్హత సాధించాలి. కౌన్సెలింగ్ ఎన్‌సీహెచ్‌ఎంసీటీ ద్వారా పొందాల్సి ఉంటుంది.


కిచెన్‌లో విద్యార్థినులకు ప్రాక్టికల్స్ శిక్షణ ఇస్తున్న దృశ్యం

రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రపాల్‌రెడ్డి


ఓటర్లకు కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి: చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి గెలుపునకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. గగన్ పహాడ్ కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్‌లోని ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసేలా ఓటర్లను అభ్యర్థించాలని కోరారు. సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్‌లో..

అత్తాపూర్ : సాయినగర్‌కాలనీలో అత్తాపూర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగానికి రక్షణ ఉండాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మోసపూరిత మాయమాటలు నమ్మి ఓటు వేస్తే మోసపోతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రమేశ్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్‌లో..

అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌గూడ, కృష్ణానగర్, శివానగర్, పలు బస్తీల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీకి ఓటేస్తే రిజర్వేషన్లు రద్దుచేస్తారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఎస్.మహేందర్, హరి, రమేశ్, సురేశ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ధన్ పాల్ రెడ్డి, భాస్కర్, నాగరాజు, మధురెడ్డి, సత్తిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు, కృష్ణ, శివా రెడ్డి, నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిథానీలోని ఎంపీహెచ్‌సీసీ రెండో అంతస్తు ప్రారంభం



సంతోష్‌నగర్: మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిథానీ)లో సీఎస్ఆర్‌లో భాగంగా మిథానీ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (ఎంపీహెచ్‌సీసీ) కేంద్రం రెండో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కేంద్రం మరో అంతస్తును మిథానీ సీఎండీ డాక్టర్ ఎస్.కె.ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.కె.ఝా మాట్లాడుతూ..ఎంపీహెచ్‌సీసీ స్థానిక ఆసుపత్రుల సహకారంతో కంటి, కార్డియో, ఆర్థియో, గైనే క్యాంపులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటి వరకు 8 నేత్ర శిబిరాలు నిర్వహించి మొత్తం 30 మంది రోగులకు కార్పొరేట్ కంటి ఆసుపత్రుల సహకారంతో శుక్ల శస్త్ర చికిత్స ఉచితంగా అందించామన్నారు. ఎంపీహెచ్‌సీసీలో బీపీ, షుగర్, రక్తహీనత వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా మందులను కూడా అందిస్తుందన్నారు. ఎంపీహెచ్‌సీసీ ట్రస్ట్ చైర్మన్, ఫైనాన్స్ జీఎం మధుబాల, ఫైనాన్స్ డైరెక్టర్ ఎస్.గౌరీ శంకర్, ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ ముత్తుకుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఉపేందర్ వెన్నం తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలో నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని మండిపడ్డారు. సకాలంలో పడే రైతుబంధు సైతం విడతల వారీగా ఇస్తున్నారని, దానికితోడు అనేక పథకాలను మధ్యలోనే నిలిపేసిందన్నారు. వాటిని గమనించిన ప్రజలు ఈ ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీ ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్‌గా పనిచేసిన కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా నిలిపిందని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఫరూఖ్, రాజ్‌కుమార్, ప్రియదర్శిని, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్ డివిజన్ పరిధిలో..

రాజేంద్రనగర్: అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, పాండురంగానగర్ తదితర బస్తీల్లో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా మంగళవారం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వనం శ్రీరాంరెడ్డి, శివ కుమార్, సంతోష్, నగేశ్, గురుముఖ సింగ్, జైహింద్ రెడ్డి, నర్సింహ, మహేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బంగి శ్రీనివాస్, యాదయ్య, భారత్ సారంగి, రవి గౌడ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాటా ఇవ్వకపోవడంతోనే హత్య

- మక్బుల్‌ను కత్తితో పొడిచిన స్నేహితుడు
- ఈ నెల 4న ఘటన
- వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

అత్తాపూర్: వ్యాపారంలో తనకు రావాల్సిన వాటాను ఇవ్వకపోవడంతో పాటు హేళనగా చూస్తున్నారని కక్ష పెంచుకుని పథకం ప్రకారం స్నేహితుడే మహ్మద్ మక్బుల్‌ను హత్య చేశాడని రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్ తెలిపారు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అసన్‌నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ మక్బుల్ (60) మనోజ్ అబ్రార్ షరీఫ్ స్నేహితులు. వారు కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. అయితే ప్రతి లావాదేవీలో మహమ్మద్ అంజద్‌కు రావాల్సిన వాటాను ఇవ్వడం లేదు. దీంతో వారిని అంతమొందించాలని అంజద్ నిర్ణయించుకున్నాడు. తన యాక్టివాలో పదునైనా కత్తిని పెట్టుకుని తిరుగుతున్నాడు. ఈ నెల 4 న రాత్రి 8 గంటలకు ఇంద్రానగర్ బస్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ సమావేశ ఉందని వారు అక్కడికి వస్తారని అంజద్ గ్రహించి వచ్చాడు. పార్టీ కార్యాలయం ఎదుట కూర్చున్న మక్బుల్‌ను వెనుకవైపు నుంచి వచ్చి కత్తితో పలుమార్లు పొడిచాడు. మనోజ్‌ను కూడా చంపే ప్రయత్నంలో అతని ఎడమ చేతికి గాయలయ్యాయి. వెంటనే మక్బుల్‌ను మైత్రి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడ్డ మనోజ్‌ను నానాన్నల్ నగర్ ప్రాంతంలోని ఆలివ్ ఆసుపత్రికి తతరలించారు. తప్పించుకు తిరుగుతున్న అంజద్‌ను సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ శ్రీనివాస్ వివరించారు. యాక్టివా వాహనంతో పాటు హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ జి. వెంకటరాంరెడ్డి, ఎస్ఐ నిమ్మల వెంకన్న, నాగరాజు, శ్రీను, ఏఎస్ఐలు హర్షద్ అలీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యం

- చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి
- హైదర్షాకోట్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్

బండ్లగూడ: దేశంలో, రాష్ట్రంలో సుస్థిర పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, ఏ–బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం గంధంగూడ నుంచి హైదర్షాకోట్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం హైదర్షాకోట్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరుకాగా, టీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడు ఎండీ ఖురేషి, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నో సాహోసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీల హామీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నారని, దీంతో చేవెళ్లతో పాటు తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో నెలకొన్న ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. హిమాయత్ సాగర్ నీటిని అందుబాటులోకి తేస్తామని అలాగే సీఎంను ఇక్కడికి తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు.


హైదర్షాకోట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న గడ్డం రంజిత్‌రెడ్డి

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు 5 వేల పక్కా ఇండ్లు కట్టిస్తానని, చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సంజీవ్, కార్పొరేషన్ ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, లతాప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, టింకురెడ్డి, చంద్రశేఖర్, అస్లాం, రాజిరెడ్డి, సంగారెడ్డి, నరేందర్, మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ, సుధాకర్, బొగాల శ్రీను, పి.ఎస్.కుమార్, బొర్రా జ్ఞాన్ అభిలాష్, గంగని అరుణ్, హరికృష్ణ, గణేశ్, ప్రవీణ్, అమీన్, ప్రేమ్, మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల వారు కాంగ్రెస్ వైపే..

రాజేంద్రనగర్: చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని వర్గాల వారు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ హ్యాప్పీ కాలనీలో రంగారెడ్డి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ విహాయ భూషణం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ డివిజన్ కో–ఆర్డినేటర్ పలుగుచెరువు మహేశ్ నాయకత్వంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సుమారు 300 మంది పాస్టర్లు వారి కుటుంబ సభ్యులతో రంజిత్ రెడ్డి సమావేశమై మాట్లాడారు. మతం, వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా గఅన్ని వర్గాల వారిని సమానత్వంతో చూసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. శ్మశాన వాటిక కోసం అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు సీఎంతో చర్చించి ఎన్నికల అనంతరం మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, నాయకులు అనుముల జాన్‌పాల్, సమన్వయకర్త గంగని అరుణ్ కుమార్, మంగళారం శ్రీనివాస్, భరత్‌రెడ్డి, సాయి ముదిరాజ్, ప్రవీణ్ యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, మహేంద్, విశాల్, సుభాష్, సురేశ్, అరుణ్‌బాబు, కిరణ్, కిశోర్, ఏ–బ్లాక్ అధ్యక్షుడు ఖాలేద్ షఫీ భాయ్, సాజిత్ పటేల్, సజ్జిత్ తదితరులు పాల్గొన్నారు.

బద్దం బాల్‌రెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకుడు దేవర వంశీ తదితరులు

గోల్కొండ: కార్వాన్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు దివంగత బద్దం బాల్‌రెడ్డి జయంతిని మంగళవారం గుడిమల్కాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకుడు దేవర వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ నెల 10న అక్షయ తృతీయ పూజలు

మణికొండ: ఈ నెల 10వ తేదీన అక్షయ తృతీయను పురస్కరించుకుని అలకాపూర్ టౌన్‌షిప్‌లోని తుల్జారాంబాగ్ ఆలయాల ఆవరణలో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అరుణాచల శివసేవా సత్సంగం నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవీ హోమం, శివుడికి రుద్రాభిషేకం, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు గోపూజ, లక్ష్మీకుబేర పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే పేదలు, బ్రాహ్మణులకు పెరుగు అన్నం, చాప, చెప్పుల జత, పండ్లు, కూరగాయలు, మజ్జిగ, విసనకర్ర, మట్టికుండ, గొడుగు, స్వయంపాకంలకు 150 బ్రాహ్మణులు, 150 మంది గోశాల సేవకులకు కిట్ రూపంలో అందించనున్నట్లు తెలిపారు. కిట్లను దానం చేయాలనుకునే వారు రూ.1916 లు తమకు చెల్లిస్తే వారి గోత్రనామాలతో దానం చేస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 96521 10433, 99856 15805 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆలస్యంగా ఎంసెట్ ప్రారంభం

మణికొండ: ఆన్‌లైన్‌లో మంగళవారం నిర్వహించిన ఎంసెట్ పరీక్ష అరగంట ఆలస్యం కావడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాలలో ఆన్‌లైన్‌లో పరీక్ష రాసేందుకు 430 మంది విద్యార్థులు వచ్చారు. ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సిన పరీక్ష 9:30 వరకు కూడా మొదలు కాకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే నిర్వాహకులు బయోమెట్రిక్ కీస్‌లలో వచ్చిన సమస్యను గుర్తించి సరి చేయడంతో పరీక్ష మొదలయ్యింది. ఆన్‌లైన్‌లో లాగిన్ అయిన తర్వాత పరీక్ష రాసేందుకు 3 గంటల సమయం ఉంటుందని వారు తెలిపారు. పరీక్ష నిర్వాహకుల బయోమెట్రిక్ సమస్యతో ఆలస్యం అయ్యిందని ఎంజీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

మణికొండలో భారీ వర్షం

మణికొండ: మణికొండలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వాతావారణం ఒక్కసారిగి చల్లబడింది. ఈదురుగాలులతో పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగడంతో కరెంట్ సరఫరాను నిలిపేశారు. లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై వరద పారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరికొన్ని రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో సకాలంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు వార్డుల వారీగా సిబ్బందిని నియమించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోనూ అత్యవసర సేవలు అందించే డిజాస్టర్ సిబ్బందిని అలర్ట్‌గా ఉంచారు. రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు చీకట్లో గడపాల్సి వచ్చింది.

‘శ్రీదేవి’లో ముగిసిన సాంకేతిక ఉత్సవం


విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి శివారులోని శ్రీదేవి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా కొనసాగిన అభ్యుదయ–24(సాంకేతిక ఉత్సవం) మంగళవారం ముగిసింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్మద మాట్లాడుతూ సాంకేతిక నిపుణులతో కమ్యూనికేషన్, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించటమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సరికొత్త ట్రెండ్, కొత్త అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన వస్తుందన్నారు. సాంకేతిక ఉత్సవంలో 4 టెక్నికల్ ఈవెంట్‌లు, స్కాన్ వెంచర్‌లు, మైండ్ మ్యాట్రిక్స్, 4నాన్ టెక్నికల్ ఈవెంట్‌లు, ఎడిటోపియా, విజన్ ఫ్యూజన్, జీపర్స్ కీపర్‌లతో పాటు అనేక ఆకర్షణీయమైన ఈవెంట్లు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్స్ డీన్ డాక్టర్ కె. శివనాగిరెడ్డి, ఆర్డీ డీన్ డాక్టర్ ఎస్. జగదీష్, కన్వీనర్, ఐటీ హెచ్‌ఓడీ డాక్టర్ బి.నరేంద్రకుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. మంగళవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కోసం ఉద్యోగులు బారులు తీరారు. బుధవారంతో గడువు ముగియనుండడంతో భారీసంఖ్యలో తరలి వచ్చారు. నియోజకవర్గ పరిధిలో 2847 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 818 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఓటు వేసిన ఏఆర్ఓ స్నేహ శబరిష్..

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఏఆర్ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ తన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. మంగళవారం ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పికెట్ కేంద్రీయ విద్యాలయంలో ఓటు వేశారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

మహిళలకు అండగా సకీనా ఫౌండేషన్



గోల్కొండ: నిరుపేద మహిళలకు సకీనా ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ ఆసిఫ్ హుస్సేన్ సోహెల్ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ తరఫున షేక్‌పేట్ డివిజన్ విరాట్‌నగర్ కుంటలో మహిళల టైలరింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, బడుగు వర్గాల కోసం సకీనా ఫౌండేషన్ గత రెండు దశాబ్దాలుగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. టైలరింగ్ సెంటర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్ ఇస్తామని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

జియాగూడ: ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జియాగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం రాత్రి జియాగూడలోని సంజయ్‌నగర్, కేశవస్వామినగర్, ఇంద్రానగర్‌లలో కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..సమర్థవంతమైన పాలన కోసం మరోసారి నరేంద్రమోదీని, హైదరాబాద్ ఎంపీగా మాధవీలతను గెలిపించాలన్నారు. గోల్కొండ జిల్లా డెయిరీసెల్ కన్వీనర్ బి.శివకుమార్‌యాదవ్, సీనియర్ నాయకుడు దర్పల్లి నర్సిములు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌యాదవ్, సతీశ్‌బిట్ల, జగన్నాథప్ప, కిషన్‌దామ, సోపు యాదవ్, అశోక్ పాల్గొన్నారు.